తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
3 జనవరి 2025
సంపుటి : 02
సంచిక : 199
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna






ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
3 జనవరి 2025
సంపుటి : 02
సంచిక : 199
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల రాజకీయం

- పోటాపోటీగా ఆప్, బీజేపీల పోస్టర్ల యుద్ధం

న్యూఢిల్లీ,
అసెంబ్లీ ఎన్నికల వేళ.. దేశ రాజధాని దిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆమ్ఆద్మీపార్టీ, భాజపా పోటీపడి వినూత్న ప్రచారం చేస్తున్నాయి. ఒకరి లోపాలను మరొకరు ఎత్తిచూపుతూ, హామీల వర్షం కురిపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాజపా విడుదల చేసిన పోస్టర్‌కు ఆప్ తనదైనశైలిలో కౌంటర్ ఇచ్చింది. -మిగతా 2 లో

## 14 నుంచే రైతు భరోసా

### కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ

- రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
- సమావేశమై పలు కీలక నిర్ణయాలు
- సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం
- జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశం
- అసలుసిసలు సాగుదారులకే సాయం




హైదరాబాద్,తరంగాలు
రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, -మిగతా 2 లో



## ఖజానాను ఖాళీ చేసిన బీఆర్ఎస్

-ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది
-పార్టీ కార్యకర్తల భేటీలో మంత్రిపొన్నం

సిద్దిపేట,తరంగాలు
పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్ధిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయం, -మిగతా 2 లో



## చిన్మోయ్ కృష్ణ దాస్‌కు దక్కని బెయిల్

11మంది లాయర్ల బృందం ప్రయత్నాలు విఫలం

ఢాకా,
దేశ ద్రోహం నేరారోపణతో బంగ్లాదేశ్‌లో అరెస్టయి జైల్లో ఉన్న హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌కు ఊరట లభించలేదు. ఆయన బెయిల్ పిటిషన్‌ను చటోగ్రామ్‌లోని కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం 11 మంది లాయర్ల బృందం ప్రయత్నించినప్పటికీ అది ఫలించలేదు. బంగ్లాదేశ్ లోని చటోగ్రామ్ మెట్రోపాలిటన్ ' -మిగతా 2 లో



## మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు

– జనవరి 13 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ,
జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు -మిగతా 2 లో

## సీఎంఆర్ కాలేజీ హాస్టల్‌లో రహస్య చిత్రీకరణ

- విద్యార్థుల ఆందోళనపై మహిళా కమిషన్ స్పందన
- సుమోటాగా కేసు నమోదు...నివేదిక ఇవ్వాలని కమిషనర్ కు ఆదేశం
- వార్డెన్‌ను తొలగించామన్న ప్రిన్సిపాల్



హైదరాబాద్‌తరంగాలు
మేడ్చల్ సీఎంఆర్ కాలేజీలో బాత్రూంలో దశ్యాలను చిత్రీకరించారని బుధవారం విద్యార్థినులు ధర్నాకు దిగిన వ్యవహారంలో వివాదం చెలరేగింది. దీంతో తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. -మిగతా 2 లో



## క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

-నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు
-డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక
-అర్జున అవార్డుకు 32మంది, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురి ఎంపిక
-అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు

న్యూఢిల్లీ,తరంగాలు
క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత -మిగతా 2 లో

## బీసీల పేరుతో కవిత రాజకీయ డ్రామా

- కవిత బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోంది
- బీసీలను అడుగడుగున అణగదొక్కిన బీఆర్ఎస్
- ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలన పై బహిరంగ చర్చకు సిద్ధమా.
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్

ముందు బిసికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి



హైదరాబాద్,తరంగాలు
కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్లుగా ఉందని విమర్శించారు. బీసీ ధర్నా చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్ పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన తర్వాత, ధర్నా చేయాలన్నారు. -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# 14నుంచే రైతుభరోసా

(మొదటి తరువాయి)

భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# చిన్మోయ్ కృష్ణ దాస్‌కు దక్కని బెయిల్

(మొదటి తరువాయి)

షన్స్ కోర్టులో 30 నిమిషాల పాటు ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. చిన్మయ్ అరెస్టు అనంతర పరిణామాలను దృష్టిలోపెట్టుకొని గురువారం న్యాయస్థానం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా.. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ప్రస్తుతానికి ఆయనకు బెయిల్ ఇవ్వలేమని కోర్టు తేల్చిచెప్పింది.బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గతేడాది నవంబరులో చిట్టగాంగ్‌లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడ బంగ్లా జాతీయజెండాను అగౌరవ పరిచారనే అభియోగాలపై 2024 నవంబరు 25న పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. అనంతరం జైలుకు తరలించారు. ఆయన తరఫున వాదనలు వినిపించేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించగా.. అతడిపై ఆందోళనకారులు దాడి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కేసును టేకప్ చేయగా.. ఆయనపైనా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చిన్మయ్ కేసును వాదించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు చిన్మయ్ భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ.. 11 మందితో లాయర్ల బృందాన్ని ఏర్పాటుచేసింది. హిందూ సాధువు చిన్మోయ్ కృష్ణ దాస్ బంగ్లాదేశ్‌లో నెల రోజులకు పైగా జైలులో ఉన్నారు. ఈ క్రమంలో కూడా ఆయనకు మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చింది. గురువారం చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ జరిపి ఆయన బెయిల్‌ను తిరస్కరించారు. దీంతో చిన్మయ్ దాస్ మరికొంత కాలం జైల్లోనే ఉండాల్సి ఉంటుంది. బెయిల్ విచారణ సమయంలో 11 మంది న్యాయవాదులతో కూడిన బెంచ్ విచారణలో పాల్గొన్నా కూడా, చిన్మోయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ లభించలేదు. అంతకుముందు డిసెంబర్ 11న బంగ్లాదేశ్ కోర్టు దాస్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను విధానపరమైన లోపాల కారణంగా తిరస్కరించింది. ఇది చాలా బాధాకరమైన వార్త అని కోల్‌కతా ఇస్కాన్ వీపీ రాధా రామన్ అన్నారు. ప్రపంచం మొత్తం దీన్ని గమనిస్తోందన్నారు. కొత్త సంవత్సరంలో చిన్మయ్ ప్రభుకి స్వేచ్ఛ లభిస్తుందని అందరూ ఆశించారని పేర్కొన్నారు. అయితే 42 రోజుల తర్వాత కూడా ఈరోజు విచారణలో ఆయన బెయిల్ తిరస్కరించబడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆయనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.చిన్మోయ్ కృష్ణ దాస్‌పై బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచినట్లు ఆరోపణలు పెడుతూ దేశద్రోహం కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో ఆయన తరఫున న్యాయవాది అపూర్బా కుమార్ భట్టాచార్జీ నేతృత్వంలో బంగ్లాదేశ్ న్యాయవాదులు వాదిస్తున్నారు. 2024 నవంబర్ 25న ఛటోగ్రామ్‌లోని హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి చిన్మోయ్ కృష్ణ దాస్‌ను అరెస్టు చేసిన తరువాత, బంగ్లాదేశ్ న్యాయవాదుల బృందం ఈ కేసును విచారిస్తోంది. చిన్మోయ్ కృష్ణ దాస్ అరెస్టు తరువాత 2024 నవంబర్ 25న చటోగ్రామ్‌లోని న్యాయస్థానం ఆయనపై దేశద్రోహం కేసులో విచారణ ప్రారంభించారు. ప్రస్తుతం ఆయన జైలులో ఉన్నప్పటికీ, ఆయన తరఫున న్యాయవాదులు బెయిల్ కోసం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఛాతీ నొప్పి కారణంగా న్యాయవాది చిన్మోయ్ కృష్ణ దాస్ కార్డియాలజీ విభాగంలో చేరారు. భౌతిక అస్వస్థత కారణంగా జనవరి 2న చిట్టగాంగ్ కోర్టులో దేశద్రోహం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న చిన్మోయ్ కృష్ణ విచారణకు ఆయన హాజరుకాలేదు. చిన్మయ్ దాస్ అరెస్టుపై, దాస్ బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటు న్నారని ఆయనపై వచ్చిన ఆరోపణల గురించి ఢాకా పోలీసులు తెలిపారు. చిన్మయ్ దాస్‌పై బీఎన్పీ మాజీ నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఈ ఆరోపణలు చేశారు. అక్టోబర్ 25న చిట్టగాంగ్‌లో హిందూ సంఘాల ర్యాలీ జరిగిందని ఖాన్ ఆరోపించారు. అక్కడే చిన్మోయ్ దాస్, మరో 18 మంది వ్యక్తులు బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారని అన్నారు. అయితే ఆ సమయంలో బీఎన్పీ నేతగా ఉన్న ఫిరోజ్ ఖాన్ పార్టీ ఆరోపణలు చేసిన కొద్ది రోజులకే బీఎన్‌పీ నుంచి బహిష్కరించబడ్డారు.

# సీఎంఆర్ కాలేజీ హాస్టల్‌లో రహస్య చిత్రీకరణ

(మొదటి తరువాయి)

కాలేజీ ఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని సైబరాబాద్ కమిషనర్‌కు మహిళా కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అమ్మాయిల బాత్ రూమ్‌లలో కెమెరాలు పెట్టి 300కు పైగా అశ్లీల వీడియోలు తీసినట్లుగా వచ్చిన మీడియా కథనాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మరోవైపు ఈ ఘటనపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. కళాశాలల చైర్మన్ గోపాల్ రెడ్డి విద్యార్థి సంఘాల నేతలతో చర్చలు జరిపారు. కాగా సీఎంఆర్ కాలేజీ ఘటనపై యాజమాన్యం నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మేడ్చల్ సీఎంఆర్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్ రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోలు చిత్రీకరించారని స్టూడెంట్స్ చేస్తోన్న ఆందోళనపై ఆ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..విద్యార్థినులు బుధవారం మధ్యాహ్నం తమకు కంప్లైంట్ చేశారని ఆయన తెలిపారు. కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లోని కొందరు అనుమానితులను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. వార్డెన్ టర్మినేట్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారని.. వారి కోరిక మేరకు హాస్టల్ వార్డెన్ ను విధుల నుండి తొలగించామన్నారు. ఈ విషయంలో అండగా ఉంటామని విద్యార్థులకు హామీ ఇచ్చామని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. హాస్టల్ సీసీ టీవీ ఫుటేజ్ పోలీసులకు ఇచ్చామని.. పోలీసుల విచారణకు పూర్తిగా సపోర్ట్ చేస్తామన్నారు. ఘటన నుండి హాస్టల్ వార్డెన్ ప్రీతిని మేం తప్పించినట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని.. ఇప్పటికే మేం ఆమెను టర్మినేట్ చేశామని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఐదుగురు లేడి సీనియర్ స్టాఫ్‌తో కమిటీ వేసి విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. స్టూడెంట్స్ మా పిల్లలతో సమానమని.. వారి భద్రతే మాకు ముఖ్యమన్నారు. నిందితులు ఎవరైనా సరే సీరియస్ యాక్షన్ తీసుకొంటామని స్పష్టం చేశారు. హాస్టల్ బాత్ రూమ్‌లో మొబైల్ ఫోన్లు పెట్టి తమ నగ్న వీడియోలు చిత్రీకరిస్తున్నారంటూ సీఎంఆర్ కాలేజీ విద్యార్థునులు బుధవారం ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. స్టూడెంట్స్‌కు మద్దతుగా విద్యార్థి సంఘాలు రంగంలోకి దిగి.. కాలేజీ ఎదుట ఆందోళన చేస్తున్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు.. హాస్టల్ కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లో కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

(మొదటి తరువాయి)

క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. భారత స్వాతంత్య్రం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అ÷-లథెటిక్స్),దీప్తి జువ్వాంజి ఉన్నారు. ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అ÷-లథెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ) స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్) మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్) రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అ÷-లథెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు.

# వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల రాజకీయం

(మొదటి తరువాయి)

ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్ ఒకే అడ్రస్‌లో వందల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చారని భాజపా ఎక్స్ వేదికగా ఆరోపించింది. ఇంటి యజమానికి తెలియకుండా నకిలీ ఓటర్లను రిజిస్టర్ చేస్తున్నారని దుయ్యబట్టింది. ఇది కేజ్రీవాల్ కొత్త గేమ్ అంటూ తీవ్ర విమర్శలు చేసింది. ఆప్‌నకు నకిలీ ఓటర్లపై ప్రేమ అనే అర్థం వచ్చేలా ఒక పోస్టర్‌ను షేర్ చేసింది. దీనికి ఆప్ కౌంటర్ ఇచ్చింది. ఆ విమర్శను తిప్పి కొడుతూ 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) అంటూ కేజ్రీవాల్ ఉన్న ఒక పోస్టర్ వీడియోను పంచుకుంది. ఇదిలాఉంటే.. దిల్లీలో ఓటర్లకు భాజపా నగదు పంపిణీ చేస్తోందని ఆమ్‌ఆద్మీ పార్టీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈమేరకు అరవింద్ కేజ్రీవాల్ ఆరెస్సెస్ అధ్యక్షుడు మోహన్ భాగవత్‌కు లేఖ రాశారు. కమలం పార్టీ చేస్తున్న తప్పిదాలను ఆరెస్సెస్ ఆమోదిస్తుందా? అని అందులో ప్రశ్నించారు. ఈ లేఖపై భాజపా స్పందిస్తూ.. ఇలా మీడియా దృష్టిని ఆకర్షించడం కోసం ఆరెస్సెస్ అధ్యక్షుడికి లేఖ రాయడానికి బదులు ఆ సంస్థ నుంచి సేవా స్ఫూర్తిని నేర్చుకోవాలని కేజ్రీవాల్‌కు హితవు పలికింది. దేశ రాజకీయాల్లోనే ఆప్ అవిశ్వసనీయ పార్టీకి ఉదాహరణ అని, దీనిని ప్రజలు అర్థం చేసుకున్నారని భాజపా అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది ఎదురుదాడి చేశారు. అబద్ధాలు చెప్పడం మానుకోవడానికి నూతన సంవత్సరం రోజున కేజ్రీవాల్ తీర్మానించుకోవాలని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ కేజ్రీవాల్‌కు మరో లేఖ రాశారు.

# ఖజానాను ఖాళీ చేసిన బీఆర్ఎస్

(మొదటి తరువాయి)

రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటాం. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది. నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.. నా గెలుపుకు మీరంతా కష్టపడి పనిచేశారు. ఈ ప్రాంతానికి ఏం ఇచ్చిన రుణం తీర్చుకోలేను. ఎంత చేసినా తక్కువే.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా పనిచేయండి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున్న తీసుకువెళ్లాలి. హుస్నాబాద్?కు 250 పడకల హాస్పిటల్ మంజూరు అయింది. ' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

# మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు

(మొదటి తరువాయి)

బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

# బీసీల పేరుతో కవిత రాజకీయ డ్రామా

(మొదటి తరువాయి)



ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కవిత బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని ్ణ÷ర్?అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్ పార్టీ. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్ గా పదవి ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం. వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.

# మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం,భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్,కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం,భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.మున్నేరు నది కిరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్.,డిజైన్,గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత,రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.బఫర్ జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది,మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది,ఎంత భూ సేకరణ చేయాలి,వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా,రాబోయే వరదల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు.అత్యధికంగా వరద ప్రవాహం ఉన్న సమయంలో మున్నేరు నది వద్ద 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా బఫర్ జోన్ నిర్దేశిస్తూ రిటైనింగ్ వాల్ డిజైన్ చేయడం జరిగిందని,రికార్డుల ప్రకారం మున్నేరు నది 36 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించిందని,దానిని పరిగణలోకి తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు చేసినట్లు కలెక్టర్ కు సంబంధిత అధికారులు తెలిపారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆమోదం పొందిన డిజైన్ ప్రకారం అవసరమైన భూసేకరణ జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు,ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు,ఇఇ అనన్య,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు,ఖమ్మం అర్బన్,రూరల్ తహసీల్దార్ లు రవికుమార్,రాంప్రసాద్ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## హరిహర నామాలను లిఖించి రామకోటి రామరాజు అందజేసిన లాయర్లు

**ఈ లిఖిత యజ్ఞంలో పాల్గొనడం మా అదృష్టం: బార్ అసోసియేషన్**



**తరంగాలు**

శివ, కేశవులకు బేధం లేదని శృంగేరి పీఠం వారు లోక కల్యాణర్థం లిఖిత యజ్ఞం చేపట్టిగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వారు శ్రీకారం చుట్టి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి భక్తునిచే లిఖింపజేస్తున్నారు. గురువారం నాడు ఈ లిఖిత యజ్ఞంలో గజ్వేల్ లాయర్లు పాల్గొని రామ, శివ నామాలను అక్కడే లిఖించి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం బార్ అసోసియేన్ అధ్యక్షులు చెన్రాజు పాండరి మాట్లాడుతూ మాకు సమయం కూడా దొరకదు అలాంటిది రామకోటి రామరాజు వల్ల మేమందరం నామాలను లిఖించి అందించే భాగ్యం కలగడం మా అదృష్టం గా భావిస్తున్నామన్నారు. ప్రతి భక్తునిచే లిఖిపజేస్తున్న రామకోటి రామరాజు పట్టుదల అమోఘం అని లాయర్లు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తుల రాజు, ప్రధాన కార్యదర్శి మర్కంటి శ్రీను, కోశాధికారి నర్సింహా చారి, న్యాయవాదులు, బాల ముకుందర్ రెడ్డి, భాస్కర్, హరికృష్ణ, హరిశంకర్, శ్రీనివాస్, నాగిరెడ్డి, నరేష్ చారి, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## కొత్త సంవత్సర కానుకగా కొత్త మెట్రో కారిడార్ల నిర్మించడం మన అదృష్టం

**-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**తరంగాలు కుత్బుల్లాపూర్**

గ్రేటర్ హైదరాబాద్ నగరానికి అనుసంధానిస్తూ రెండు కీలక మెట్రో కారిడార్లు నిర్మించడం పట్ల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చాలా తోడ్పడుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మెట్రో రైల్ ఫేస్-2 బీ లో భాగంగా ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్ బండ్,బోయిన్ పల్లి,సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ మీదిగా 23 కిలోమీటర్ల వరకు అదే విధంగా జెబియస్ నుండి షామీర్పేట్ వరకు 22 కిలోమీటర్ల వరకు నిర్మాణం పొడగించే ప్రతిపాధనపై సీఎం రేవంత్ రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలిపారు. మెరుగైన కనెక్టివిటీని కోరుకునే నివాసితులకు ఈ పొడిగింపు కల సాకారమైందన్నారు. గత ప్రభుత్వంతో ఈ అంశాన్ని ఎన్నిసార్లు లేవనెత్తినా పట్టించుకోలేదన్నారు.ఈ ప్రాంతాలకు మెట్రో సేవలను విస్తరిస్తున్నందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




**ఆలేరు ఆర్సీ, జనవరి 02(తరంగాలు) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై,పలు సమస్యలపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీఎంతో చర్చించారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 02(తరంగాలు) :** 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ను తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆవిష్కరించారు. ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నూతన సంవత్సర క్యాలెండర్ ఏర్పాటు చేయడం జరిగింది. మంత్రి చేత ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

## ఇండ్ల లబ్ధి దారుల సర్వేను తనిఖీ చేసిన ఎంపీడీఓ రాములు నాయక్




**ఆలేరు ఆర్సీ, జనవరి 02(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో గురువారం రోజు ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులను గుర్తింపు కోసం ప్రభుత్వం అధికారులు నిర్వహించిన సర్వేను తనిఖీ చేసిన ఎంపీడీఓ జె రాములు నాయక్, వీరివెంటా పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేకానంద ను సన్మానించిన మేడ్చల్ మెట్రో సాధన సమితి



**తరంగాలు కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద గురువారం మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసి మేడ్చల్ ప్రాంతానికి మెట్రో సాధనలో కీలకంగా వ్యవహరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఉత్తర తెలంగాణ ప్రాంతానికి కీలకమైన కుత్బుల్లాపూర్ ప్రాంతం నుండి నిత్యం నగరానికి లక్షలాదిమంది ప్రయాణిస్తుంటారని, ప్రజల మనోభావాలను ప్రభుత్వానికి గుర్తుచేసి మెట్రో ను సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు కుంట సిద్ధిరాములు, మెట్రో సాధన సమితి కమిటీ సభ్యులు సంపత్ రెడ్డి, జార్జ్, మహేందర్ రెడ్డి, గోరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, పుప్పాల నాగరాజు, అనిల్ సామినేని, గిరిధర్, మోహన్ రెడ్డి, చిరంజీవి, సురేష్, భూపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,ఎన్ఎంసి మునిసిపల్ సిబ్బంది



**తరంగాలు కుత్బుల్లాపూర్**

నిజాంపేట్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను ఎన్ఎంసి మునిసిపల్ సిబ్బంది సాయి, హరి కృష్ణ, రమేష్, అరుణ్, వెంకట్, నంద కిషోర్, శివ, రాహుల్, రవి నాయకులు మంజునాథ్, దశరథ్,యువ నాయకులు ఆనంద్ రెడ్డి, అభిమానులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం



**ఆలేరు ఆర్సీ, జనవరి 02(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిసాన్ సమ్మాన్నిధి ప్రతి రైతుకు 10,000 , 50 కేజీల డిఏపి కి 1350 రూపాయలు, ప్రతి రైతుకు ఫసల్ బీమా సౌకర్యం ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బండారు సత్యనారాయణ, ఎస్సీ బిజెపి మండల ఉపాధ్యక్షులు బూడిది నరసింహ, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మధు, భూత్ అధ్యక్షులు సాయి రెడ్డి చంద్రారెడ్డి, లోడ్ వెంకటయ్య, విజయ్, యువమోర్చా నాయకులు లోడి సాయి,సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ప్రధాని మోడీకి పాలాభిషేకం



**ఆలేరు ఆర్సీ, జనవరి 02(తరంగాలు) :** భారతదేశ అన్నదాతలకు ప్రధాని మోడీ నూతన సంవత్సర కానుకగా రైతులకు అందించే కిసాన్ సమ్మన్ నిధి 6000 నుండి10000 ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. దీనికి రైతులు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో పాలభిషేకం కార్యక్రమం ఆలేరు మండల,పట్టణ కమిటీల ఆధ్వర్యంలో చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల,పట్టణ అధ్యక్షులు,కమిటీ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య.




**-టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో టిపిటిఎఫ్ 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

**-సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి ఉద్ఘాటన.**

**కేసముద్రం, జనవరి 2, (తరంగాలు)**
కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో టి పి టి ఎఫ్ 2025 సంవత్సర క్యాలండర్ ను మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మరియు జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య లు సంయుక్తంగా ఆవిష్కరించారు.అనంతరం టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ టి పి టి ఎఫ్ ఒక నిబద్ధతగల,సంఘమని , విద్యార్థుల, పాఠశాలల మరియు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని కొనియాడారు. ఈ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో, రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని , విద్యార్థుల మరియు పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహరాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు బందెల రాజు, ఉపాధ్యక్షులు కొమ్ము రాజేందర్, కార్యదర్శులు ఊట్కూరి ప్రణయ్ ,చందర్, జిల్లా కౌన్సిలర్ ఎం .సదయ్య అకడమిక్ సెల్ కన్వీనర్ జి శ్రీనివాస్ , ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, జ్యోతి, శ్రీవిద్య , కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన కొలను



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలుగు దినపత్రిక ప్రజాజ్వాల నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లిలోని తన కార్యాలయంలో ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు ముదిరాజ్, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ..నిత్య నూతన కథనాలతో, ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా ప్రజాజ్వాల దిన పత్రిక పనిచేయడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ప్రజాజ్వల దినపత్రిక మరింత అభివృద్ధి చెందలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మనకు ముక్తిని శక్తిని ప్రసాదించేదే రామనామం

**అద్దాల మందిరం వద్ద పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు**



రామ నామమే శాశ్వతమని నమ్మిన హారేరామ హరేకృష్ణ భజన బృందం నేటికి 21వ వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద సీతారాములకు సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండనక, వాననక, చలిని కూడా లెక్క చేయకుండా ప్రతిరోజు రామాలయంకు ఉదయం 4గంటలవరకు చేరుకొని హారేరామ నామ సంకీర్తనను ప్రారంభించి సూర్యోదయం లోపే 6గంటలకు హారతి ఇచ్చేవాన్ని అని తెలిపారు. మనకు చివరి వరకు తోడు వచ్చేది, వెంట ఉండి నడిపించేది రామ నామమే అన్నారు. అందుకే ప్రతి రోజు రామనామాన్ని లిఖించి తరించాలన్నారు. ప్రస్తుతం అద్దాల మందిరం వద్ద నామ సంకీర్తన కొనసాగిస్తున్నామన్నారు.


# దాసరిపల్లెలో మహా అన్నదానం





**నర్సంపేట జనవరి 02 తరంగాలు:**
నర్సంపేట మండలం దాసరి పల్లె గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం రాత్రి అయ్యప్ప స్వాముల మహా అన్నదాన కార్యక్రమం మాజీ వార్డు సభ్యుడు కాలే శ్రీలత రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గురుస్వామి అంకూస్ గౌడ్ ఆధ్వర్యంలో భాజా భజంత్రీల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమంలో కుటీరం స్వాములు పోతరాజు చేరాలు, ఇమ్మడి చంద్రమౌళి, గాదం అన్వేష్, అమ్మ హరీష్, ఎల్లబోయిన కుమార్, తుమ్మ కరుణాకర్, బుడగొండ రమేష్, కోరే మహేష్, పోతరాజు కుమారస్వామి, గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామ శాఖ అధ్యక్షునికి పరామర్శ



**జఫర్గడ్ ప్రతినిధి,జనవరి02 (తరంగాలు):**
మండలంలోని తమ్మడపల్లి జి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపర్తి చంద్రయ్య అనారోగ్య సమస్యతో హనుమకొండ లోని హాస్పటల్ లో చికిత్స పొందుతుండగా హాస్పటల్ వెళ్లి వారిని పరామర్శించిన స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నెపు అశోక్, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్ ,జఫర్గడ్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు

# ఏకాగ్రతతో చదివి అద్భుతమైన ఫలితాలు సృష్టించవచ్చు

**-డీఈవో ఏ.రవీందర్ రెడ్డి**




**కేసముద్రం,జనవరి 2, (తరంగాలు)**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అందించిన ఆర్థిక సహకారంతో 42 మంది పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిఏ రవీందర్ రెడ్డి,విశిష్ట అతిథులుగా కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుండైనా ఏకాగ్రతతో చదివితే పదవ తరగతి పరీక్షలలో అద్భుతమైన ఫలితాలు సృష్టించవచ్చని,రేపటినుండి 33 జిల్లాలలో లేని విధంగా,మనజిల్లాలోప్రతి సబ్జెక్టుకు నాలుగు రివిజన్ టెస్ట్ లు నిర్వహిస్తున్నామని తెలిపారు.వాటితో ప్రతి సబ్జెక్టు క్షుణ్ణంగా చదవడం అవుతుందని,తద్వారా పబ్లిక్ పరీక్షలలో సునాయాసంగా రాయడం జరుగుతుందని, తద్వారా మంచి గ్రేడ్ పాయింట్లు సాధించవచ్చు అన్నారు.85 రోజులు కష్టపడితే 85 సంవత్సరాలు హాయిగా ఉండవచ్చని,ప్రతి నిమిషం వినియోగం చేసుకొని కష్ట పడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరారు.అలాగే కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల,అభివృద్ధి కోసం తాను వెన్నంటి ఉంటానని తెలిపారు.ఉపాధ్యాయ బృందం పదవ తరగతి మెటీరియల్ అందించడం సంతోషకరమైన విషయమని,ఈ సందర్భంగా వారిని అభినందించారు.దీంతో బాగా చదివితే వారికి ఎలాంటి సహకారమైనా అందించడానికి సిద్ధమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.అప్పారావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, క్రీడా పోషకులు రావుల మురళి, కురెళ్ళి సతీష్, ఉపాధ్యాయ బృందం ఆర్ ఏకాంబరం, బి.సత్యనారాయణ,తండ సదానందం, వి. నాగేందర్, ఆర్.బిక్షపతి,ఎం. యాకాంబరం, వి.రాజేంద్ర చారి, బి.బాలషౌరెడ్డి,కే. రాములు, ఎం.శ్రీనివాస్,కే. పార్వతి,ఎండి జుబేర్ అలీ,వి. రాము,కొప్పుల శంకర్,జి. నాగరాజు, ఏ.లింగయ్య, ఆఫీస్ సబార్డినేట్ యు.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి యువజన సంఘం మండల అధ్యక్షుడిగా చలమల్ల కిరణ్ నియామకం



**కేసముద్రం,జనవరి 2, (తరంగాలు)**
గురువారం మండల కేంద్రంలో మండల,పట్టణ పద్మశాలి సంఘ పీఎస్టీల ఆధ్వర్యంలో యువజన సంఘాన్ని నియమించిన నేపథ్యంలో అధ్యక్షుడిగా రెండవసారి కేసముద్రం స్టేషన్ చెందిన చలమల్ల కిరణ్ నియమితులు అయ్యారు.అలాగే ప్రధాన కార్యదర్శిగా ఎల్లె సురేష్,కోశాధికారిగా గడ్డం సంతోష్,ఉపాధ్యక్షులుగా కాముని నరేష్,గోనే సురేష్, దాసరి సురేష్,కార్యదర్శులుగా మిడతనపల్లి సాత్విక్,కొండ్లె శేఖర్,కార్యవర్గ సభ్యులుగా సామల మహేష్,సామల మల్లేష్ నియమించబడ్డారు.నూతనంగా ఏర్పడ్డ పద్మశాలి యువజన సంఘ పి ఎస్ టి లను, ఇతరులను బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి రెండోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జర్నలిస్టులకు ప్రతిపాదించిన ఇంటి స్థలాలకు రక్షణ కల్పించండి

**-తహసీల్దార్ కు జర్నలిస్టుల వినతి**



**చెన్నూరు, జనవరి 02. (తరంగాలు)**
పదకొండేళ్ల క్రితం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని బుధవారం రోజున పట్టణానికి చెందిన పలువురు నేతలు ఆక్రమించే ప్రయత్నం చేయగా వారిని అడ్డుకొని, అట్టి స్థలానికి రక్షణ కల్పించాలని చెన్నూరు ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం రోజున చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లిఖార్జున్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం చెన్నూరు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కనుకుంట్ల వెంకట్రాజ్ మాట్లాడుతూ, పదకొండేళ్ల క్రితం అప్పటి అధికారులు జర్నలిస్టుల సంక్షేమార్థం వారి ఇళ్ల స్థలాల నిర్మాణానికి చెన్నూరు శివారులోని సర్వే నెం 863లో గల 2ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ప్రతిపాదించగా, నాటి నుండి నేటి వరకు తాము అట్టి స్థలానికి రక్షణ కల్పిస్తూ వస్తున్నామని, కానీ కొద్ది రోజులుగా పట్టణానికి చెందిన పలువురు కీలక నేతలు అట్టి స్థలాన్ని కబ్జా చేసేందుకు కుట్ర పన్నుతున్నారని, అందులో భాగంగా బుధవారం రోజున అట్టి స్థలాన్ని చదును చేసే ప్రయత్నం చేయగా వారిని అడ్డుకున్నామని అన్నారు. వారు చేస్తున్న ఆగడాలపై స్థానిక తహసీల్దార్ కు పలుమార్లు పిర్యాదు చేసినా వారు స్పందించడం లేదని, ఇప్పటికైనా అట్టి స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేసి, కబ్జాకు ప్రయత్నం చేస్తున్న అక్రమార్కులపై తగు చర్యలు తీసుకొని జర్నలిస్టుల ఇంటి స్థలాలకు ప్రతిపాదించిన స్థలానికి రక్షణ కల్పించాలని వెంకట్రాజ్ కోరారు.

# సీఎం కప్ తైక్వాండోలో బంగారు పథకం సాధించిన మాయేరా కుల్సుమ్

**-ఎస్ఆర్ డీజీ పాఠశాల గర్వకారణం**



**3మిర్యాలగూడ జనవరి 02(తరంగాలు):**
మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ఆర్ డీజీ పాఠశాలలో 6వ తరగతి విద్యార్థిని మాయేరా కుల్సుమ్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో అద్భుత ప్రదర్శన చేస్తూ బంగారు పథకం గెలుచుకుని జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చింది.డిసెంబర్ 30 నుండి జనవరి 2వ తేదీ వరకు గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ తైక్వాండో పోటీల్లో అండర్ 14 విభాగంలో పాల్గొన్న కుల్సుమ్ తన అద్భుత ప్రతిభతో బంగారు పథకాన్ని కైవసం చేసుకుంది.
ఈ సందర్భంగా ఎస్ఆర్ డీజీ పాఠశాల డీజీఎం, జోనల్ ఇంచార్జి సురేష్, ప్రిన్సిపాల్ జానీ మరియు ఉపాధ్యాయులు మాయేరా కుల్సుమ్‌ను ఘనంగా అభినందించారు. వారు మాట్లాడుతూ, కుల్సుమ్ విజయం పాఠశాల పేరును నిలిపే గొప్ప మైలురాయి. ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆశిస్తున్నాం అని తెలిపారు.పాఠశాల విద్యార్థులు, సిబ్బంది ఈ గర్వకారణ ఘనతకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

హైలైట్ వీడియో పాయింట్స్:
1. విజయం: మాయేరా కుల్సుమ్ బంగారు పథకం సాధన.
2. ఆయోజకులు: గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ.
3. అభినందనలు: డీజీ మేనేజర్, జోనల్ ఇంచార్జి, ప్రిన్సిపాల్ ద్వారా ప్రత్యేక శుభాకాంక్షలు.
4. విజయ ప్రేరణ: పాఠశాల అభివృద్ధి, క్రీడా ప్రోత్సాహం.

# టీటీడీపీ సీనియర్ నాయకులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**-పోగుల సైదులు గౌడ్**

**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 2 (తరంగాలు):**
తెలంగాణ తెలుగుదేశం పార్టీ (టీటీడీపీ) సీనియర్ నాయకులు పోగుల సైదులు గౌడ్ పార్టీకి తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీటీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు బక్కని నరసింహులు, టీటీడీపీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్ లను కలిసి శుభాకాంక్షలు అందించారు.

నాయకుల సందేశం:
ఈ కార్యక్రమంలో సైదులు గౌడ్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.







దివంగత నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన తనను గుర్తుచేసుకుంటూ, ఎన్టీఆర్ స్థాపించిన పసుపు పార్టీని నమ్మి, నేటి వరకు పార్టీకి అంకితంగా పనిచేస్తున్నామన్నారు.

పార్టీ విశ్వసనీయతపై అభిప్రాయం:
ఎన్ని ఆఫర్లు వచ్చినా, ఎన్ని అవకాశాలు తలుపుతట్టినా, నా ఏకైక మాట– నేను తెలుగుదేశం పార్టీలోనే ఉంటాను. చంద్రబాబు నాయుడు తో కలిసి పని చేస్తానన్న నమ్మకం మాకు ఉంది, అని గౌడ్ స్పష్టం చేశారు.

తెలంగాణలో పూర్వవైభవంపై ఆశాభావం:
తెలుగుదేశం కార్యకర్తల కృషి, పార్టీ క్యాడర్ బలం, నిజాయితీ కలిగిన నాయకత్వం ద్వారా త్వరలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మళ్లీ పూర్వ వైభవాన్ని సాధిస్తుందని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా నేతల అందరికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పార్టీకి తాను అంకితభావంతో ఉంటానని తెలియజేశారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-డిమాండ్ కు అనుగుణంగా మెనూ ఏర్పాటు చేయాలి**
**-కలెక్టరేట్ ఆవరణలో క్యాంటీన్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి**
**-సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
గురువారం కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి పరిశీలించి క్యాంటీన్ లో కూర్చొని టీ త్రాగారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాంటీన్ నిర్వాహకులతో డిఆర్డిఓతో మాట్లాడుతూ...ఇందిరా మహిళా క్యాంటీన్ వద్ద పాత్రలు కడిగేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో కలెక్టరేట్ ఉద్యోగుల డిమాండ్ ప్రకారం మెనూ ఏర్పాటు చేయాలని,క్యాంటీన్ కు వచ్చే ప్రజలు, ఉద్యోగులకు అందిస్తున్న సేవలు, భోజనం నాణ్యత,రుచిపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటు లోటుపాట్లు లేకుండా క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు రెండవ అంతస్తులో క్యాంటీన్ ఉన్నట్లు తెలిసే విధంగా కలెక్టరేట్ ఆవరణలో, బస్ స్టాప్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని,క్యాంటీన్ లో బయటి భోజనం అనుమతించరాదని, ఉద్యోగులు తమ వెంట తెచ్చుకున్న భోజనాన్ని వారికి కేటాయించిన భోజనశాలలో కూర్చొని తినే విధంగా సూచించాలన్నారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొవుద్దీన్ ,అధికారులు, తదితరులు ఉన్నారు.

# వార్డు అభివృద్దే ప్రధాన లక్ష్యం

**-కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్**

**నర్సంపేట జనవరి 01 తరంగాలు:**
గురుస్వామి వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని రెండవ వార్డ్ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్ గురువారం మున్సిపల్ నిధుల నుండి 16 లక్షల రూపాయలతో వార్డులో సీసీ రోడ్లను ప్రారంభించారు. వార్డు పరిధిలోగల కమలాపురం గ్రామంలో ముత్తినేని వీరన్న ఇంటి నుండి గనే సోమన్న ఇంటి వరకు సీసీ రోడ్డు, కపాటి నాగేందర్ ఇంటి నుండి ముత్తినేని వీరన్న ఇంటి వరకు సిసి రోడ్డు, అల్లం సాంబయ్య ఇంటి నుండి నల్ల భారతి వరకు సైడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజు యాదవ్ మాట్లాడుతూ గత కొంతకాలం నుండి ప్రజలు రాకపోకలకు ఇబ్బందిగా ఉండడంతో గుర్తించి సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ కాలువలకు నిధులు కేటాయించి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కుంభంను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర సేవాదల్ కార్యదర్శి బాలరాజు





**ఆలేరు ఆర్సీ, జనవరి 02(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు కుంభం కీర్తి రెడ్డిలను గురువారం రోజు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి పూల బొకేతో ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి, రేణుక ఎల్లమ్మ తల్లి, స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు మరియు ఎన్నో ఉన్నత పదవులు అలరించాలని కోరుకుంటూ రాష్ట్రసేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, హీరకర్ శ్రీను, ఎండి కరీం భాయ్,తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మొదటి ప్రాధాన్యత గుడిసె వాసులకు ఇవ్వాలి

**-గుడిసె కేంద్ర వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన**



**చెన్నూర్, జనవరి 02. (తరంగాలు)**
చెన్నూరు మండలం బాబురావుపేట శివారు సర్వే నెంబర్ 8 లో పేదల గుడిసెలు వేసుకొని 4వ రోజు నిరసన కార్యక్రమాల్లో బోడంకి చందు సిపిఎం ఏరియా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా కనీస సౌకర్యాలు లేకున్నా, అక్కడే నివసిస్తున్నారు. గుడిసెలు వేసుకున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు, నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న హామీలో ఇందిరమ్మ ఇళ్లు మొదటి ప్రాధాన్యతగా గుడిసె వాసులకు ఇవ్వాలని, దేశాన్ని అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న పాలక ప్రభుత్వాలు, పేదవాళ్లు ఇంటి జాగ కోసం పోరాటం చేస్తున్నారంటే వాళ్ళ అభివృద్ధి ఏ మేరకు చేశారో మనకు అర్థమవుతుంది. కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్ల ఆస్తులు కట్టబెడుతూ పేదవాళ్లకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యాయని, అభివృద్ధి అంటే పేదవానికి విద్య, వైద్యం, కూడు, గూడు, ఉద్యోగం, అందినప్పుడే పేద ప్రజల అభివృద్ధి అవుతారని అవి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వా లపై ఉందని, అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బండారి రాజేశ్వరి, అనసూర్య, రేణుక, శ్యామల, వెంకటస్వామి, శ్రీనివాస్, గుడిసెవాసులు పాల్గొన్నారు.

# ఈవిటీజింగ్ పై గోల్కొండ స్కూల్లో అవగాహన సదస్సు షీ టీం ఆధ్వర్యంలో



**మిర్యాలగూడ ఆర్సీ జనవరి 02(తరంగాలు):**
మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల గోల్కొండ స్కూల్లో ఈవిటీజింగ్ సోషల్ మీడియాపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని షీ టీం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం షీ టీం ఎస్సై నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు, డ్రగ్స్ ఎవర్నెస్,ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా,మహిళలపై జరుగుతున్న ఘటనలపై సూచనలు విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. విద్యార్థులు ఎక్కువగా ఈ మధ్యకాలంలో ఫోన్లకు అడ్జెక్టు అవుతున్నారని ఫేస్బుక్,ట్విట్టర్,ఇస్టాగ్రం వల్ల ఇబ్బందులు కలుగుతాయని అన్నోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే ఎత్తకూడదని సూచించారు. విద్యార్థులు తమ ఆత్మ రక్షణ కోసం కరాటే, బాక్సింగ్,జూడో వంటి ఆటలను నేర్చుకుంటే తమకు తాను రక్షించుకోవచ్చని వారు అన్నారు. విద్యార్థులు ఎక్కువగా డ్రగ్స్ లకు ఆల్కహాలకు బానిసలు కావద్దన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన,సోషల్ మీడియా పై జరుగుతున్న మోసాల గురించి విద్యార్థులకు తెలియజేస్తూ డయల్ పోలీస్100 కాల్స్ ఉపయోగాలు పై విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బెల్లంకొండ ఉపేందర్ శ్రావణి,ప్రిన్సిపాల్ అజయ్ కుమార్,రాగి రెడ్డి నవీన్ రెడ్డి,అధ్యాపక బృందం గోపాల్,అతీక్,వెంకటేశ్వర్లు,రాజేశ్వరి,కళ్యాణి,మలీహ, రఫీ,భగవాన్,ఉసెన్, షి టీం ఎ ఎస్ఐ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు



**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 2 (తరంగాలు):** మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాపూజీ నగర్ నివాసి కోడెల వెంకటేశ్వర్లు కి రూ. 54,000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 7వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి (మిర్యాలగూడ సీతక్క) చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ పాతూరి ప్రసాద్, కాంగ్రెస్ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, పిన్నపురెడ్డి రామిరెడ్డి, మన్యం శ్రీనివాసరావు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. మిర్యాలగూడ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## మండల ప్రజలు ఆధార్ సేవా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ**

**నల్లబెల్లి, జనవరి 2, తరంగాలు :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల తహసీల్దార్ ఆఫీసులో ఈనెల జనవరి 8 నుండి 17 వరకు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ సెంటర్ సర్వీసులు చేయబడతాయి కావున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ముప్పు కృష్ణ తెలిపారు . 2010 నుండి 2016 మధ్యలో ఆధార్ చేసుకున్న వారందరూ ఓటర్ ఐడి కార్డ్ లేదా బ్యాంక్ అకౌంట్ లేక పోతే ఇంటి పన్ను లేదా రేషన్ కార్డు లేదా గ్యాస్ బిల్లు లేదా లేబర్ కార్డు లేదా ఫిషర్మెన్ కార్డు ఏదైనా ధ్రువపత్రాలు సమర్పించి డాక్యుమెంట్ అప్డేట్ చేసుకోవాలన్నారు. దీనికి గాను 50 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. అదేవిధంగా ఆధార్ కార్డులో పేర్లు అడ్రస్ మార్పులకు గాను 50 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. ఏబయోమెట్రిక్ అప్డేట్లు చేసుకోవడానికి గాను 100 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. కొత్తగా ఆధార్ చేయించుకునే చిన్నపిల్లలకు ఉచితంగా ఆధార్ నమోదు చేయబడుతుంది అని తెలిపారు.

## అస్సిసి స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి



**చెన్నూర్, జనవరి 02. (తరంగాలు)** చెన్నూరు పట్టణంలో గల నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి అస్సిసి ప్రైవేట్ పాఠశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ అస్సిసి పాఠశాల యజమానులు వారికి ఇష్టం వచ్చినట్లుగా పాఠశాలను నడిపిస్తున్నారు. ఒక ప్రక్కపాఠశాల నడుపుతూ, మరో ప్రక్క భవనం నిర్మిస్తున్నారు. ఒక వేళ విద్యార్థులకు ఏదైనా జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని వారు అన్నారు. తక్షణమే దీని పైన విద్యాశాఖాధికారి స్పందించి, ఇట్టి నిర్మాణం ను ఆపాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జుమ్మిడి గోపాల్, చిప్పకుర్తి శ్రీనివాస్, రేగుంట క్రాంతి కుమార్, పాల్గొన్నారు.

## విజయ్ గోస్వామి మృతదేహం గుర్తింపు-కార్తీక్ మిశ్రా కోసం గాలింపు కొనసాగుతోంది



**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 02 (తరంగాలు):** మిర్యాలగూడ గురువారం గాలింపు చర్యల్లో భాగంగా విజయ్ గోస్వామి మృతదేహం పానుగోడు రిజర్వాయరులో గుర్తించబడింది. అయితే కార్తీక్ మిశ్రా మృతదేహం ఇంకా గుర్తించబడలేదు. గాలింపు చర్యలు యథావిధిగా కొనసాగుతున్నాయి.

**ప్రత్యేక గమనిక:** గాలింపు చర్యల్లో పాల్గొన్న అన్ని బృందాలకు ప్రత్యేక ధన్యవాదాలు. జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకముగా కలిసినకలిసిన రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

# గిరిజన మహిళను పిల్లలను నడిరోడ్డుపై గెంటేసిన భర్త

**-ఇంటికి తాళం వేసి వెళ్ళిపోయిన భర్త**

**-మహిళా సంఘాల ఆధ్వర్యంలో మళ్లీ ఇంట్లోకి**

**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు షేర్ జాన్ బి**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గ్రామంలోని సంతిపాకల బజారులో నివాసం ఉండే అతను ఒక గిరిజన మహిళను వివాహం చేసుకొని ఇద్దరు పిల్లలు అయిన తర్వాత ఆ గిరిజన మహిళను మానసికంగా వేధించడం ప్రారంభించాడు. ఇలా నేధిస్తూ వేధిస్తూ వస్తూ అతను తన తల్లి పాల్వంచలో నివాసం ఉంటుంది. భార్య పిల్లలను వదిలేసి పాల్వంచ వెళ్లి తన తల్లి దగ్గర ఉంటున్నాడు. గిరిజన మహిళ కూలీ పని చేసుకుంటూ ఆపిల్లలను పోషించుకుంటూ సంతపాకుల బజార్లో ఉన్న ఇంట్లో పిల్లలతో కలిసి ఉంటున్నది. కొంతకాలం అయిన తర్వాత 2024 డిసెంబర్ 25వ తారీకున తన తల్లితో కలిసి ఆ గిరిజన మహిళను పిల్లలను రోడ్డుపై గెంటివేసి ఆ సంతపాకులో ఉన్న ఇంటికి తాళం వేసి తిరిగి పాల్వంచ తన తల్లితో వెళ్లిపోయాడు. ఆ గిరిజన మహిళల పిల్లలు నడిరోడ్డుపై ఉన్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు అయిన షేక్ జాన్ బి కి తెలియటంతో మహిళా సంఘాలతో కలిసి హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని విషయం మొత్తం చుట్టుపక్కల వాళ్ళని అడిగి తెలుసుకుని మహిళా అధికారులతో మాట్లాడి పోలీసు వారి సహకారంతో ఆ మహిళను మళ్ళీ ఆ ఇంట్లోకి చేర్చడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న పలు సంఘాల నాయకులు జాన్ బి కి మహిళా సంఘం కార్యకర్తలకు చరవాణిలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విషయంపై జాన్ బి మాట్లాడుతూ మహిళలకు ఎప్పుడు ఎక్కడ ఎలా అన్యాయం జరిగిన మహిళా సంఘం అందరి సహకారంతో ముందుకు నడవడానికి ఎలాంటి పరిస్థితిలో నున్న వెనకడుగు వేయనని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ జాన్ బి కృతనిజంతో ఉన్నానని తెలియజేశారు.

# నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలి





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలి**

**-జిల్లా ప్రగతిలో సహాయ,సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియా లని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నూతన సంవత్సరం సందర్భంగా అదనపు కలెక్టర్ లు డా.పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి కేకును కట్ చేసారు .ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....నూతన సంవత్సరం లో ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ప్రజలకు అందించుటకు ప్రణాళికబద్ధంగా పని చేయాలన్నారు. జిల్లా ప్రగతిలో సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైనా ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు గ్యారెంటీ పథకాల అమలు, అభివృద్ధి చర్యలు, జాతీయ రహదారుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఉద్యోగి తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు కొంత సమయం నడవాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, రోజు శారీరక వ్యాయామం చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగత జీవితాల్లో కూడా ఉద్యోగులు సఫలీకృతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను పక్కాగా పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన విధులు విజయవంతంగా చేస్తూనే మన వ్యక్తిగత బాధ్యతలను సైతం పక్కగా నిర్వహించుకోవాలని ప్రణాళికా బద్ధంగా ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన వసతి గృహంలో నూతన సంవత్సర వేడుకలు

**-విద్యార్థులతో సబ్-కలెక్టర్ సందడి**

**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 02 (తరంగాలు):** మిర్యాలగూడ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో నూతన సంవత్సరం, 2025 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సబ్-కలెక్టర్ హాజరై, విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారి భవిష్యత్తుకు ఉత్తమ ఆశయాలు వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలందరికీ చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాల్గొని, విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రత్యేక సందేశం అందజేశారు.



# అందరు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలి.






**-చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకిషన్**

**తరంగాలు జనవరి 02 చెన్నారావుపేట**
గురువారం వరంగల్ జిల్లా, లింగగిరి గ్రామంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం గురువారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ బాలకిషన్ మరియు యు.బి. ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి. వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి హాజరయ్యారుఅనంతరంఈకార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు ఆర్.బి.ఐ. సహకారంతో లింగగిరి గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ నేరల పైన శ్రీ ధరణి స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం గ్రామ ప్రజలకు చాలా శ్రేయస్కారం. ఇప్పుడున్న సమాజంలో సైబర్ నేరాలు మిత్తిమీరిపోయాయి సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎక్కువ శాతం యువత ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు గురవుతున్నారు. యువత మాత్రమే కాకుండ సమాజంలో చాలావరకు కొందరు నష్టపోతున్నారు కాబట్టి ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ల వలలో పడి నష్టపోవద్దు మరియు ఆర్..బి.ఐ. మరియు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను అందరు తప్పకుండ సద్వినియోగం చేసుకోగలరని ఆయన అన్నారు. అనంతరం ఎఫ్.ఎల్. సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతు అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఎస్.బి.ఐ. బ్యాంక్ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, సి. సి. కిరణ్ కుమార్, ఎం.పి.ఎస్. ప్రధానొపాద్యాయులు కట్టస్వామి, ఆర్. పి. సునంద, ఎస్.ఎచ్ జి. మహిళ సంఘ ప్రతినిధులు దేవేంద్ర, భవాని, పార్వతి, రైతు సంఘ అధ్యక్షులు వీరన్న, యువజన కార్యదర్శి వేణు, నవీన్, ఎస్..బి. ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వజర్ గణేష్, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి యూత్ పునాది

**-ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ కు అభినందన**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని, దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కృషి అని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా మంత్రి పొంగులేటిని ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు.తొలుత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ నాయకుడు చీకటి కార్తీక్ కి సూచించారు.

## మాజీ మంత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-నల్లమోతు భాస్కర్ రావు**





**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 2 (తరంగాలు):**
ఆంగ్ల నూతన సంవత్సరం-2025 సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే మరియు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు హైదరాబాద్ లో మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు మరియు గుంటకండ్ల జగదీష్ రెడ్డి నివాసాలకు వెళ్లి పూల బొకేలను అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా, భాస్కర్ రావు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో సమిష్టిగా కృషి చేస్తామని, పార్టీ బలోపేతానికి అంకితభావంతో ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులాల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు సమర్పించండి

**-కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్**

**పాలేరు ఆర్సీ.02 జనవరి (తరంగాలు )**
రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఇంగ్లీష్ మీడియం బోధనలతో కూడిన ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనారిటీ .విద్యార్థులకు ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న, ఆయా గురుకులాల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానాన్ని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ పత్రిక ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు మీసేవ ద్వారా గాని ఇంటర్నెట్ సేవా కేంద్రాల ద్వారా గాని ,ఆధార్ కార్డు బోనస్పైడ్ సర్టిఫికెట్, పాస్పోర్ట్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మొబైల్ నెంబర్ తో 100 రూపాయలు పక్ష ఫీజులు జత చేయడంతో దరఖాస్తు సమర్పించాలని, తుది గడువు 01 ఫిబ్రవరి 2025 వరకు ఉంటుందని . రాష్ట్రంలో ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2025వ సంవత్సరం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యార్థులకు కేటాయించిన ఆయా కేంద్రాలలో నిర్వహించబడుతుందని స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల బాలురు తిరుమలాయపాలెం కళాశాల పాఠశాల ప్రిన్సిపల్ వేము భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు ఆయా గురుకులాల్లో మిగిలిన ఈ 6 7 8 9 తరగతులు బ్యాక్లాగ్ సీట్లకు విద్యార్థులు ఆన్లైన్లో నమోదు చేసుకునేందుకు ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకై దరఖాస్తుదారులు http://tgswreis tealangana giv in వెబ్సైట్ని చూడవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ కోరారు..

## ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలి

**ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో డిఎంహెచ్వో కు వినతిపత్రం**




**కేసముద్రం,జనవరి 2, (తరంగాలు)**
వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహించిన పొనుగోటి ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలిని కోరుతూ లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి మురళీధర్ కు వినతిపత్రం అందజేశారు.కేసముద్రం మండలం బేరువాడకు చెందిన బోడ గణేష్ అనే వ్యక్తి చికిత్స నిమిత్తం గత నెల 23 వ తేదీన మహబూబాబాద్ లోని పొనుగోటి హాస్పిటల్ తీసుకురాగా అతని ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీయుటకు ఆ ఆసుపత్రి యాజమాన్యం కారణమైన అయ్యారని,అట్టి ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిఎంహెచ్వో కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ బోడ లక్ష్మణ్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అంగోత్ చందులాల్,అర్బన్ అధ్యక్షులు మూడు రవి నాయక్,ఎల్ ఎస్ ఓ జిల్లా ప్రధాన కార్యదర్శి గూగులోతు నరేష్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు చదును కొరకు యువకుడి చొరవ

**-సుమారు 80 వేల రూపాయలతో మొరం పనులు**
**-సోలోమాన్ అనే యువకుడి సోలో పెర్ఫామెన్స్**



**కేసముద్రం,డిసెంబర్ 2, (తరంగాలు)**
గ్రామ ప్రజలు,రైతులు సరైన రోడ్డు లేక పొలాల దగ్గరకు వెళ్లాలంటే ప్రజలు, రైతులు నరకయాతన ఉండేది. ఇట్టి విషయాన్ని గమనించిన ఆ యువకుడు వారి సమస్యను తీర్చడానికి పూనుకున్నాడు.మర్రి తండా గ్రామపంచాయతీ పరిధిలోగల చెరువు ముందు తండాకు చెందిన యువకుడు సొలోమోన్ మర్రితండాలో గల డొంక రోడ్డును జెసిబి పిచ్చి మొక్కలను తొలగించి,సుమారు కిలోమీటర్ పొడవునా మొరం మట్టి తో చదును చేయించాడు.ఈ సందర్భంగా సోలోమాను మాట్లాడుతూ రైతులు నిత్యం ఈ దారి గుండా వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు చేస్తుండే వారని కానీ,ఈ రోడ్డు డొంకలా ఉండి, వర్షం వచ్చినప్పుడు అనేక ఇబ్బందులకు రైతులు గురి అయ్యే వారిని తెలిపారు. వారి కష్టాలను చూసి తన సొంత ఖర్చుతో దాదాపు 80,000 రూపాయల విలువ గల మొరమ్మట్టిని దారి పొడవుతా పోయించి చదును చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు,రైతుల యొక్క బాధలను దృష్టిలో ఉంచుకొని వారి సమస్యను తీర్చడానికి ముందుకు వచ్చిన జాటోత్ సోలోమాను గ్రామ ప్రజలు తండావాసులు యువత ఈ సందర్భంగా అభినందించారు.అలాగే భవిష్యత్తులో ఇలాంటి పనులు ఇంకా ఎన్నో చేయాలని వారు అభిలాషించారు.

## ఆధార్ సేవా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నల్లబెల్లి,02జనవరి,తరంగాలు:**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల తహసీల్దార్ ఆఫీసులో ఈనెల జనవరి 8 నుండి 17 వరకు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ సెంటర్ సర్వీసులు చేయబడతాయని సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ముప్పు కృష్ణ తెలిపారు.2010 నుండి 2016 మధ్యలో ఆధార్ చేసుకున్న వారందరూ ఓటర్ ఐడి కార్డ్ లేదా బ్యాంక్ అకౌంట్ లేకపోతే ఇంటి పన్ను లేదా రేషన్ కార్డు లేదా గ్యాస్ బిల్లు లేదా లేబర్ కార్డు లేదా ఫిషర్మెన్ కార్డు ఏదైనా ధ్రువపత్రాలు సమర్పించి డాక్యుమెంట్ అప్డేట్ చేసుకోవాలన్నారు.దీనికిగాను 50 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు.అదేవిధంగా ఆధార్ కార్డులో పేర్లు అడ్రస్ మార్పులకుగాను 50 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. బయోమెట్రిక్ అప్డేట్లు చేసుకోవడానికిగాను 100 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు.కొత్తగా ఆధార్ చేయించుకునే చిన్నపిల్లలకు ఉచితంగా ఆధార్ నమోదు చేయబడుతుందని తెలిపారు.

## 2025 జనవరి 4 న ఖమ్మం కు డాక్టర్ కే ఏ పాల్ రాక

**-సర్పంచ్ లు మేధావులతో ఆత్మీయ సదస్సు**
**-మీడియాతో ముఖాముఖి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ 2025 జనవరి 4 న ఖమ్మం రానున్నారు.ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు,పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆత్మీయ సదస్సులను నిర్వహిస్తున్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలే లక్ష్యంగా రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్లు చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను పూర్తి చేశారు.ఈనెల 4 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మంలోని బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో సంభాషించనున్నారు.అనంతరం సర్పంచులు,మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించనున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ సామాజికవర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని డాక్టర్ కె.ఎ.పాల్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన





-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం...

**పాలేరు ఆర్సీ.02జనవరి(తరంగాలు)-కూసుమంచి**
మండలంలో ఇటీవల కాలంలో ఇటీవల సిపిఎం పార్టీ సభ్యులు, సానుభూతిపరులు మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆయా కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గురువారం మండలంలోని జజ్జులరావుపేట గ్రామంలో కల్లూరి గూడెం సొసైటీ మాజీ చైర్మన్ వెల్లంపల్లి అశోక్ మాతృమూర్తి వెల్లంపల్లి నాగమ్మ, మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన తాటికోండ రామారావు ,ఇటీవల కాలంలో మృతిచెందగా గురువారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అయా గ్రామాల్లో నాగమ్మ , రామారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇంటికెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వై.విక్రమ్,మల్లెల సన్మతరావు, షేక్ బషీరుద్దీన్, జబ్బర్, మాజీ జడ్పిటిసి సభ్యురాలు ఎర్రబోయిన భారతి,మండల కమిటీ సభ్యులు, మూడు గన్యా నాయక్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, జవ్వాజీ శ్రీను,, వెంకటయ్య, పడిశాల శేషయ్య, ఎస్. కే బాబు, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీను, చిట్టూరి వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, తాళ్లూరి రవి, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షల తెలియజేసారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ నూతన ఆంగ్లనామ సంవత్సరంలో ప్రజలంతా నూతన ఉత్తేజంతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు.అనంతరం దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్ గారి జన్మదిన సందర్భంగా పులే బొకె ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు తెలుగు వార్త దినపత్రిక వారి నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను, పల్లవి కిడ్స్ ప్లే స్కూల్ వారి నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు.

## ఉద్యోగ విరమణ పొందిన హొంగార్డుకు సన్మానం

-ఖమ్మం సిపి సునీల్ దత్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఉద్యోగ విరమణ పొందిన హొంగార్డు బి.వెంకన్న ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎఆర్.ఏసీపీ సుశీల్ సింగ్,హొంగార్డ్ ఆర్ ఐ సురేష్, ఖమ్మం జిల్లా హొంగార్డ్ ఆఫీసర్ సంక్షేమ సంఘం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే,ఎంపీని కడియం కలిసిన కాంగ్రెస్ నాయకులు





**జఫర్గడ్ ప్రతినిధి,జనవరి 02, (తరంగాలు):**
మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యను మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఇల్లందుల శ్రీనివాస్, జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిలి,మాజీ సర్పంచ్ హిమాయత్ నగర్ తాటికాయల అశోక్ తదితరులు ఉన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ వారిచే మామిడి మొక్కలు నాటిన వన ప్రేమికులు

-గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య,పద్మశ్రీ వనజీవి రామయ్య



**నర్సంపేట ఆర్సీ, 02జనవరి, తరంగాలు:**
నూతన సంవత్సరం సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ వారిచే ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ రిటైర్ ఏఈ చల్లా రగోత్తమ్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత,వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య,పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్యలకు కలెక్టర్ ముజామిల్ ఖాన్ మామిడి మొక్కను అందజేశారు.తదనంతరం పద్మశ్రీ వనరామయ్య ఇంటి వద్ద ఎర్రచందనం మొక్క నాటారు.శాలువతో సత్కరించి వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య,పద్మశ్రీ వనజీవి రామయ్యతో ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ లైన్ ఇన్స్పెక్టర్ చెల్మిక చారి, గుండెబోయిన రమేష్,కక్కెర్ల శ్రీధర్ గౌడ్,తదితరు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 370వ రోజు అన్నదానం



**వరంగల్,02జనవరి, తరంగాలు:**
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపురం గ్రామానికి చెందిన మహమ్మద్ రంజాన్ అలీ,రబియా బీ ల జ్ఞాపకార్థం వారి కుమారులు మొహమ్మద్ ఖాదర్, మొహమ్మద్ కరీం, కుమార్తె ఖైరున్నిస,వారి కుటుంబ సభ్యుల సహకారంతో వరంగల్ ములుగు రోడ్డులోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 370వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ఖాదర్,మొహమ్మద్ కరీం,ఖైరున్నిస, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్,సృజన,జ్యోతి,భావన, బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్),యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెళ్ళి కార్తిక్,తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ టీయుటిఎస్ 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**జఫర్గడ్ ప్రతినిధి జనవరి 02 (తరంగాలు):**



మండల కేంద్రం లోని జడ్.పి.హెచ్.ఎస్ జఫర్గడ్ పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ 2025 సంవత్సరం క్యాలెండర్ ను ఎంఈఓ రఘునందన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కే సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి యు రామారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి.సదానందం, ఏ.సతీష్ కుమార్, డి.శ్రావణ్ కుమార్, బి.పెద్దిరెడ్డి జిల్లా బాధ్యులు ఏ.సోమయ్య, మండల బాధ్యులు, వెంకటేశ్వర్లు,భాస్కర్ తో పాటు పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ విజయకుమార్, వివిధ పాఠశాలల సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనినారు

## మాస్ ప్రథమ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలి

-మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు



**వర్దన్నపేట,02జనవరి,తరంగాలు:**
మాదిగల ఐక్య సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవ సభకు మాదిగలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాస్ కమిటీ సభ్యులు,మాదిగలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం హన్మకొండలోని హొటల్ హరిత కాకతీయలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సభలకు రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ తప్పకుండా హాజరు కావాలని,అదే విధంగా జిల్లా కమిటీలు కూడా హాజరయ్యేలా ఆయా జిల్లాల నాయకత్వం చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజా సంఘాలు పార్టీలకు అతీతంగా నాయకులందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుటపత్తి నాయక్ తండావాసుల ధర్నా





**-అనంతరం కలెక్టర్ వినతిపత్రం అందజేత**

**చెన్నారావుపేట,02జనవరి,తరంగాలు:** తండాలను గ్రామపంచాయతీలలో విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. చెన్నారావుపేట మండలంలోని పత్తి నాయక్ తండాను స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సొంత గ్రామం అమీనాబాద్ లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి నిరసన తెలిపారు.నియోజకవర్గంలోని తండాలను పాత గ్రామపంచాయతీలలో విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రకటించి రాష్ట్రస్థాయిలో ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గిరిజనులకు అండగా ఉంటామని వారు తెలిపారు.

# ఆరోగ్యదర్శిని వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ



**హనుమకొండ,02జనవరి,తరంగాలు:** ఆరోగ్యదర్శిని 10వ వార్షికోత్సవ సంచికను,నూతన సంవత్సర క్యాలెండర్ ను హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సీనియర్ జర్నలిస్ట్,వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి బుధవారం ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ హెూమియో వైద్యుడు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆరోగ్యదర్శిని పక్షపత్రిక పదేళ్లుగా నిర్విరామంగా వెలువరించడం అభినందనీయమన్నారు.అలాగే ఉచిత హెూమియో క్యాంపులు నిర్వర్తిస్తూ ప్రజలకు హెూమియోపతి పై అవగాహన కల్పించడంలో విశేష కృషి చేస్తున్నారన్నారు.ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ ఒకవైపు వైద్యం చేస్తూనే మరొకవైపు ఆరోగ్య దర్శిని పక్షపత్రికను 10 సంవత్సరాలుగా కొనసాగించడం హర్షనీయమన్నారు. సమాజానికి విలువైన ఆరోగ్య సూచనలు ఇచ్చే ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఇటువంటి ఆరోగ్య సమాచార పత్రిక 10 సంవత్సరాలుగా డాక్టర్ శ్రీధర్ సంపాదకత్వంలో మన వరంగల్ నుంచి వెలువడుతుండడం అభినందనీయం అన్నారు.నూతన సంవత్సరం అందరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ఆనందంగా జీవించాలని తెలిపారు.అనంతరం ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎడిటర్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచమంతా ఆరోగ్యం గురించి పరితపిస్తూ అనారోగ్యం గురించి కలత చెందుతుందన్నారు.నేడు వస్తున్న వ్యాధులకు రూ.వేల నుండి లక్షల రూపాయలు ఖర్చు అయినా కూడా కొన్ని సమస్యలు నయం కావడం లేదన్నారు . ఇప్పుడు ఇప్పుడే ప్రజలు ప్రత్యామ్నాయ మార్గం గురించి అన్వేషిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత సరళ వైద్య విధానాలకు రోజురోజుకీ ఆధరణ పెరుగుతుందన్నారు.ప్రజా శ్రేయస్సును కాంక్షిస్తూ ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ యొక్క ఆరోగ్య దర్శిని పక్షపత్రికను నడపడం జరుగుతుందన్నారు. ఈ ప్రయాణంలో సహకరిస్తున్నటువంటి పాఠకులకు, మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరిక విజయకుమార్, వేణురావు, తమ్మడపల్లి రాజు,పూజారి విజయ్,దేవేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,పి.విజయ్,బుర్ర సుధాకర్,రాజు ప్రసాద్, సంపత్,కే. సుదాకర్, రాజు,వెంకట్, రాజేందర్,సతీష్, సంతోష్,కోమాకుల మధు,కోచ్ కూరపాటి రమేష్, పెరుమాండ్ల వెంకట్,రాజు యాదవ్,కృష్ణ, పీసురాజిరెడ్డి, మోహన్ రావు,బిక్షపతి,శశి,చంటి, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల నిరవధిక సమ్మెకు ప్రజాసంఘాల మద్దతు




**వర్ధన్నపేట,02జనవరి,తరంగాలు:** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సివిల్ సప్లయ్ హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి.నియోజకవర్గ కేంద్రంలోని సివిల్ సప్లయిస్ గోడౌన్ వద్ద సమ్మె చేస్తున్న హమాలీ కార్మికుల సమ్మెకు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ గురువారం దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయి హమాలీలను కార్మికులుగా గుర్తించకుండా శ్రమదోపిడీకి పాల్పడుతుందన్నారు. అనేక పోరాటాల ఉద్యమాల తరువాత ప్రభుత్వం గత 15 సంవత్సరాల క్రితం యూనియన్లతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం పకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచి అమలుచేస్తామని అంగీకరించి అమలు చేయకుండా దాటు వేస్తూ ప్రభుత్వం కార్మికుల పట్ల కాలయాపన చేస్తుందన్నారు.డిసెంబర్ 18న వందలాదిమంది హమాలీ కార్మికులు రాష్ట్ర సివిల్ సప్లయి కార్యాలయాన్ని ముట్టడించిన వెంటనే జీవో విడుదల చేసి పెరిగిన హమాలీ రేట్లను బకాయిలతో సహా చెల్లించాలని ప్రభుత్వానికి చెప్పినప్పటికీ జీవో విడుదల చేయకపోవడంతో బుధవారం నుండి నిరవధిక సమ్మె చేస్తామని హమాలీ కార్మికులు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చినా స్పందించక పోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇప్పటికైనా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే వామపక్ష ప్రజాతంత్ర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల నిరవధిక సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అంజయ్య మాదిగ, తెలంగాణ అంబేద్కర్ జిల్లా కోకన్వీనర్ జంగిలి భాస్కర్,హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు జలగం బిక్షపతి,హమాలీ కార్మికులు జలగం మోహన్,కొండేటి శ్రీను,జలగం రవి,వెలమకంటి భుజంగం,జలగం స్వామేలు,బరిగెల ప్రకాశం,జలగం సుమన్,కొండేటి సంపత్,గుండె వెంకన్న,ఐత రాజు, కొండేటి శ్రీకాంత్,జలగం సుమన్(చిన్న), కొండేటి రవి, ఉప్పునూతల శ్రీను,తిరుపతి సమ్మక్క,కత్తుల రాజు, కొండబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి ఎగుమతుల్లో పోటీ పడాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





**వరంగల్,02జనవరి, తరంగాలు:** మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక ఉత్పత్తులు సాధించి ఎగుమతుల్లో పోటీ పడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో శుక్రవారం జరిగే మామిడి రైతుల అవగాహన కార్యక్రమంపై పండ్ల మార్చంటస్, మార్కెటింగ్ అధికారులు,ఉద్యాన శాఖ అధికారులతో జరిగిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిలాలోని ముఖ్యంగా వర్ధన్నపేట, రాయపర్తి,పర్వతగిరి మండలాల్లో మామిడి పంట పండించే రైతులు ఉన్నందున నాణ్యమైన సాగు పొందేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవనాల అధికారుల ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు.మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం,ఎగుమతికి ఉండే విధంగా పాటించవలసిన యాజమాన్య పద్ధతుల పై సదస్సులో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించనున్న దృష్ట్యా మామిడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనెలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,ఏఎంసి కార్యదర్శి నిర్మల,హార్టికల్చర్ అధికారి రాకేష్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,ఫ్రూట్ మార్చంట్ అధ్యక్షులు వెల్ది సాంబయ్య,ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి



**వర్ధన్నపేట,02జనవరి, తరంగాలు:** వర్ధన్నపేట మాజీ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మిని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకులు అరూరి రమేష్ పరామర్శించారు. హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతున్న మాజీ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మిని గురువారం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు.ఈ సందర్బంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఆయన వెంట కాజీపేట దర్గా పాక్స్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ కొయ్యాడ రాజు, తదితరులు ఉన్నారు.

# జీవంజి దీప్తి అర్జున అవార్డుకు ఎంపికవడం గర్వకారణం

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**




**వరంగల్,02జనవరి,తరంగాలు:** పారా అథ్లెటిక్ జీవంజి దీప్తి అర్జున అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్రీడా పురస్కారాలలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తి పారా అథ్లెటిక్ మూడవ స్థానం సాధించిన సందర్భంగా కేంద్ర క్రీడల శాఖ అర్జున అవార్డుకు ఎంపిక చేసిన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పక్షాన,వర్ధన్నపేట నియోజకవర్గం పక్షాన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## గ్లోబల్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**హనుమకొండ,02జనవరి,తరంగాలు:**
గ్లోబల్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నూతన సంవత్సర క్యాలెండర్ 2025ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు.గురువారం హనుమకొండలో గ్లోబల్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ చైర్మన్ కుందారపు కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ద్వారా ఎంతోమంది విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఉద్యోగాలు చేస్తూ జీవితంలో సెటిల్ అవుతున్నారని, సంస్థ సేవలు మరింతగా విస్తరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద గౌడ సంఘం అధ్యక్షులు సమ్మెట సూర్యనారాయణ,ఉపాధ్యక్షులు సట్ల సూరన్న,కత్తి వేణు,సట్ల నరసింహులు .లక్ష్మీనారాయణ,సాయిలు,కోటి,సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని

**హైదరాబాద్,02జనవరి,తరంగాలు:**
ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.గురువారం తాండూరు శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డిని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి టీజీ క్యాబ్ నూతన సంవత్సర క్యాలెండర్,డైరీని అందజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, డైరెక్టర్లు బోజారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశ్వరరావు, రమేష్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు



**హైదరాబాద్,02జనవరి, తరంగాలు:**
కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ దండా రాజిరెడ్డిని లయన్స్ క్లబ్ రెండవ ఉప గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి,స్పందన సర్వీసు సొసైటీ కార్యదర్శి,లయన్స్ క్లబ్ థౌసండ్ పిల్లర్స్ హన్మకొండ అధ్యక్షులు చొప్పరి సోమయ్య లు మర్యాద పూర్వకంగా కలిశారు.గురువారం హైదరాబాద్ లోని వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డి ఛాంబర్ లో లయన్స్ క్లబ్ రెండవ ఉప గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి,స్పందన సర్వీసు సొసైటీ కార్యదర్శి, లయన్స్ క్లబ్ థౌసండ్ పిల్లర్స్ హన్మకొండ అధ్యక్షులు చొప్పరి సోమయ్య కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన శేరి సతీష్ రెడ్డి

**హైదరాబాద్02జనవరి,తరంగాలు:**
తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి గురువారం నాడు బంజారాహిల్స్ లోని మంత్రుల సముదాయం నందు గల వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కను అందజేసి మంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.సంజీవరావు డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పనింద్ర కుమార్, కూకట్ పల్లి మాజీ ఉపాధ్యక్షులు రేష్మ, విజయమ్మ, శ్రీధర్ చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, రాజు,ప్రకాష్, వెంకటేష్ గౌడ్, పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు, మంత్రి వారిని ఆప్యాయంగా పలకరించి అభినందనలు తెలిపారు, పార్టీని మరింత అభివృద్ధి కోసం ప్రతి నాయకులు కార్యకర్తలు శక్తివంతన లేకుండా కృషి చేయాలన్నారు, అదేవిధంగా నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శ్రీ శేరి సతీష్ రెడ్డి మంత్రి గారితో ప్రత్యేక సమావేశం నియోజకవర్గంలోని పలు సమస్యలను పలు అభివృద్ధి పనుల గురించి వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రిగారు చెప్పారని వారన్నారు.

# మృతుల కుటుంబాలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ









**ఐనవోలు,02జనవరి,తరంగాలు:**
పలు మృతుల కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.ఐనవోలు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మడికొండ మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు మామ రాజారపు మల్లయ్య అనారోగ్యంతో మరణించగా గురువారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు మృతుడి స్వగృహానికి చేరుకొని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఐనవోలు మండల కేంద్రంలోని శతనాల పుష్పలత,బరిగెల రత్నం,కత్తుల నాగలక్ష్మి మరణించగా బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం పున్నేలు గ్రామానికి చెందిన జిల్లా గోపీ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా గురువారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో పాల్గొని మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్,ఎస్టి సెల్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరకంటి మోహన్,మాజీ ఎంపిటిసి బొల్లెపల్లి మధు గౌడ్,మండల మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా,ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు యాకర సాంబయ్య,మండల అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగెల భాస్కర్,ఇల్లందుల సారయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన సీఐ శ్రీనివాస్




### -పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్



**వర్ధన్నపేట,02జనవరి,తరంగాలు :**
నూతన సంవత్సరం క్యాలెండర్ 2025ను వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మెరుగు రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు.గురువారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో వర్ధన్నపేట మండల పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు కొండేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ 2025ను సీఐ శ్రీనివాస్,ఎస్ఐ మెరుగు రాజు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం నాయకులు సీఐ,ఎస్ఐ లకు శాలువా కప్పి సన్మానించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాల భారిన పడకుండా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిదంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు అభిమానులు కృషి చేస్తూ ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం నాయకులు జెట్టి కృష్ణంరాజు, జలగం మహేష్,గుండె రాజు,కొండేటి బాలకృష్ణ, కొండేటి గణేష్,బొక్కల గణేష్,మేకల చరణ్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త ప్రణాళికలతో జిల్లాను ప్రధమ స్థానంలో నిలపాలి








**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్,02జనవరి,తరంగాలు:**
2025 నూతన సంవత్సరంలో సరికొత్త ప్రణాళికలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు జిల్లా అధికారులు కలసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారులు ఉమారాణి, సత్యపాల్ రెడ్డి,ఏవో విశ్వ ప్రసార్,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి,బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత,డిడబ్ల్యుఓ రాజమణి,ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి,డిపిఓ కల్పన,ఎల్డీఎం రాజు సంబంధిత కలెక్టరేట్ సూపర్డెంట్ సంబంధిత జిల్లా అధికారులు,టిజిఓస్, టీఎన్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ సత్య శారదాను కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ నూతన ఉత్సాహంతో నూతన సంవత్సరంలో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం టిజిఓస్,ట్రెస్మా,టీఎన్జీవోస్ అధ్యక్షులు రామిరెడ్డి,గజ్జెల రామ్ కిషన్,టిజిటిఏ అసోసియేట్ ప్రెసిడెంట్ ఇక్బాల్,టిజిఆర్ఎస్ఏ అసోసియేట్ ప్రెసిడెంట్ రేణుక,టిజిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగులందరూ నూతన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లాను రాష్ట్రంలో అగ్రభాగంలో ఉంచాలని కలెక్టర్ తెలిపారు.

# గీసుగొండలో జరగబోయే రాష్ట్ర స్థాయి ఖోఖో టోర్నమెంట్ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షా






**-సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పక్కగా నిర్వహించాలి**
**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, 02జనవరి,తరంగాలు:**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం గీసుగొండ మండలంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సీనియర్స్ ఖోఖో టోర్నమెంట్ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో పాల్గొని ఏర్పాట్లు పక్కగా నిర్వహించాలని సంబంధిత అధికారులను అదేశించారు.రాష్ట్ర స్థాయి ఖోఖో టోర్నమెంట్ ను జనవరి 8 ,9 ,10, 11 తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి సీనియర్స్ ఖోఖో టోర్నమెంట్ కు దాదాపు 500 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని,వారికి కావలసిన మౌళిక సదుపాయాల ఏర్పాటుకు చేయుటకు డిఆర్ఓ విజయలక్ష్మి,డీఈవో జ్ఞానేశ్వర్, గీసుకొండ ఎమ్మార్వో రియాజుద్దిన్,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్య వాణి,వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ,వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ,గీసుగొండ స్పెషల్ ఆఫీసర్ సురేష్,తదితర అధికారులతో సమీక్షించి త్రాగునీటి వసతులు,శానిటేషన్,హాస్టల్ సౌకర్యం కల్పించుట తదితర అంశాల పై సమీక్షించారు.టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోటా రాంబాబు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# త్రాగు నీరు ఇప్పించండి సారు

**భద్రాద్రి 02జనవరి,తరంగాలు:**
పాల్వంచ పట్టణ పరిధిలో ఉన్నా పాండురంగాపురం తండా గ్రామ పంచాయతీ గ్రామస్తులు గత రెండు నెలలుగా నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇదే విషయమై అధికారులకు ఎంత మొర పెట్టుకున్న ఏ ఒక్కరు సమస్య పరిష్కారం చేయలేదు, దీనితో విసుకు చెందిన ప్రజలు గ్రామ పరిధిలో ఉన్నా బోర్ దగ్గర ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు, అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు, ఒకవైపు భగీరథ నీళ్లు గత వారం రోజులు గా రావటం లేదు అనీ, అలాగే పంచాయతీ నీళ్లు రాక రెండు నెలలు కావస్తున్న అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, డ్రైనేజి అస్తవ్యస్తంగా ఉన్నదని, విధి లైట్లు వెలగటం లేదని, అలాగే గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని ఎంపిడివో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్



వీరబాబు కీ వినతి పత్రం ఇవ్వటం జరిగింది,.. స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శి, యంపివో, యంపిడివో లు ఎవ్వరు స్పందించలేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో గార్ల శ్రీను, రాము ఇట్టేబోయిన, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, చల్లా లింగయ్య తదితరులు పాల్గోన్నారు, సమస్య పరిష్కారం చూపకపోతే ఖాళీ బిందెలతో ఆఫీస్ ముందు నిరసన ధర్నా చేస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు



## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బూర్గంపాడు నాయకులు...




**బుర్గంపహాడు: 02జనవరి,తరంగాలు:**
తెలంగాణ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదేం వీరయ్య గురువారం జన్మదినం సందర్భంగా బూర్గంపాడు కాంగ్రెస్ నాయకులు భద్రాచలంలో తన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి,డిసిసి మైనార్టీ అధ్యక్షులు మహిముద్ ఖాన్ పీసీసీ సభ్యులు తాళ్లూరు చక్రవర్తి, జిల్లా నాయకులు చెల్లా వెంకటనారాయణ,గాంధీనగర్ కమిటీ అధ్యక్షులు తిరుపతి చంటి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై ఫిర్యాదు



**కూకట్ పల్లి 02జనవరి,తరంగాలు:**
స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాదయాత్ర , నిర్వహిస్తున్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. మూసాపేట్ చౌరస్తా నుంచి హౌసింగ్ బోర్డ్ రోడ్డు, జేఎన్టీయూ రోడ్ లో ట్రాఫిక్ సమస్య, రోడ్ల ఆక్రమణల కారణంగా ఉదయం సాయంత్రం వేళ ట్రాఫిక్ జామ్, దోమల బెడద పై స్థానికులు పెద్ద ఎత్తున బండి రమేష్ కి ఫిర్యాదు చేశారు కూకట్ ప ల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మైనారిటీ నాయకులు, SC సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## చింతల్ పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ 02జనవరి,తరంగాలు:**
కుత్బుల్లాపూర్131 డివిజన్ పద్మా నగర్ ఫేస్ -2 రింగ్ రోడ్డు వద్ద చింతల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ( మాట్లాడుతూ... పద్మశాలి సంఘం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. మూడు పర్యాయాలు నా గెలుపులో కీలకంగా వ్యవహరించి హ్యాట్రిక్ గెలుపును అందించిన పద్మశాలి కులస్తులకు ఎప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. అనంతరం చింతల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాలడుగు సత్యనారాయణ జన్మదినోత్సవం సందర్భంగా కేకును కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరిష్, మేడ్చల్ ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, తదితరులు పాల్గొన్నారు.



# బాలయ్య కొత్త పాట రిలీజ్

సింహా సినిమాలో దబిడి దిబిడే అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పే డైలాగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడిదే డైలాగ్‌ను పాటగా మార్చేసి ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్‌ను ఇవాళ సాయంత్రం 5:16 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా స్టైలిష్ మాస్ డ్యాన్స్ ఉండబోతున్నట్టు లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4నలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనున్న విషయం తెలిసిందే.

# లవ్ స్టోరీని రివీల్ చేసిన క్రీర్తిసురేష్




'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్. తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ ను కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత నెల గోవాలో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఆంటోనీతో తన ప్రేమబంధాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది కీర్తి సురేశ్. 12వ తరగతి చదువుతున్నప్పుడే తాను ఆంటోనీతో ప్రేమలో పడినట్లు చెప్పుకొచ్చింది. తన కంటే ఆంటోనీ ఏడేళ్లు పెద్ద అని.. 15 ఏళ్ల నుంచి ఇద్దరం ప్రేమించుకుంటున్నట్లు తెలిపింది. తొలిసారి 2010లో ఆంటోనీ తనకు ప్రపోజ్ చేసినట్లు చెప్పుకొచ్చింది. 2016 నుంచి ఇద్దరి బంధం మరింత బలపడిందని.. తనకు ఆంటోనీ ప్రామిస్ రింగ్‌ను బహుమతిగా ఇచ్చినట్లు తెలిపింది. పెళ్లి చేసుకునే వరకూ ఆ రింగ్‌ను తీసేయలేదని చెప్పింది. తాను నటించిన సినిమాల్లో కూడా ఆ రింగ్‌ను గమనించొచ్చని పేర్కొంది. 'మేమిద్దరం వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచడానికే ఇష్టపడతాం. ఎన్నో సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నా.. పెళ్లి ఫిక్స్ అయ్యే వరకూ మా ప్రేమ విషయం సీక్రెట్‌గానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. నేను ఆంటోనీతో ప్రేమలో ఉన్నట్లు నా స్నేహితులు, ఇండస్ట్రీలో కొంతమందికి మాత్రే తెలుసు. సమంత, విజయ్, అట్లీ, ప్రియా, ప్రియదర్శన్ వంటి వారికి మాత్రమే మా ప్రేమ గురించి తెలుసు. 2017లో మేమిద్దరం మొదటిసారి విదేశాలకు కలిసి వెళ్లాం. 2022లో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చాం. 2024 డిసెంబర్‌లో ఒక్కటయ్యాం. ఆంటోనీ నా కెరీర్‌కు చాలా సపోర్ట్ ఇస్తాడు. తను నా జీవితంలోకి రావడం నిజంగా నా అదృష్టం' అని తన ప్రేమ కథను వివరించింది ఈ మహానటి.

# చేసిన సినిమాలన్నీ ఫ్లాప్.. కానీ హాట్‌నెస్ కేరాఫ్ అడ్రస్



సినిమా ఇండస్ట్రీలో చాలా మంది ముద్దుగుమ్మలు స్టార్ హీరోయిన్ రేంజ్ కు వెళ్ళడానికి చాలా ప్రయత్నిస్తూ ఉంటారు. కానీ కొంతమంది భామలకు అదృష్టం కలిసి రాదు. ఎన్ని సినిమాలు చేసినా అవి ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నారు. సోషల్ మీడియాలో మాత్రం క్రేజీ ఫోటోలు, వీడియోలతో ప్రేక్షకులను కవ్విస్తున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ కూడా అంతే.. చేసిన సినిమాలన్నీ డిజాస్టర్స్ కానీ అమ్మడి ఫాలోయింగ్ చూస్తే మతిపోవాల్సిందే. ఈ బ్యూటీ చేసిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరిచాయి.. కానీ క్రేజ్ మాత్రం కేక. అందంలో తనకు తానే సాటి.. పరువాలతో కుర్రకారును తన వలలో వేస్తుంది ఈ కుర్రాది. గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తున్న తొలి సినిమాతోనే అభిమానులను ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్. ఒకేఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ గా మారిన ముద్దుగుమ్మల్లో ప్రియా ప్రకాష్ వారియర్ ఒకరు. ఈ క్రేజీ బ్యూటీ సినిమాలతో కంటే సోషల్ మీడియాలోనే ఎక్కుగా బిజీగా గడిపేస్తోంది. చేసింది తక్కువ సినిమాలే కానీ మంచి క్రేజ్ తెచ్చుకుంది. కేవలం ఒక్క వీడియో క్లిప్‌తో రాత్రికి రాత్రే పాపులర్ అయ్యింది ప్రియా ప్రకాష్ వారియర్. కన్ను కొట్టి కుర్రకారును కట్టిపడేసింది. ఓరు ఆధార్ లవ్ అనే సినిమాతో పరిచయం అయ్యింది ఈ చిన్నది. ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. కానీ ప్రియా ప్రకాష్ కు మంచి క్రేజ్ వచ్చింది.ఆతర్వాత మలయాళంలో వరుసగా సినిమాలు చేసింది. ఇక తెలుగులో నితిన్ హీరోగా నటించిన చెక్ అనే సినిమాతో అడుగు పెట్టింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. కేరళకు చెందిన ఈ బ్యూటీ మలయాళ సినిమాలతో పాటు తెలుగు, హిందీ, కన్నడ సినిమాల్లోనూ నటిస్తోంది. మొన్నామధ్య పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసి నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ హీరోయిన్ గా కాదు. తేజ్ సిస్టర్ గా కనిపించింది ఈ భామ. ఈ సినిమా తర్వాత మరో సినిమా ఒకే చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటోంది. హాట్ ఫోటోలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ చిన్నది. తాజాగా ఈ భామ షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్ళ మతి పోగొడుతున్నాయి.



# ధనుష్ కొత్త సినిమా ఫస్ట్ లుక్ విడుదల

గతేడాది 'కెప్టెన్ మిల్లర్', 'రాయన్' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లను అందుకున్నాడు ధనుష్. రాయన్ సినిమాతో అయితే మెగఫోన్ పట్టి మరోసారి దర్శకుడిగా నిరుపించుకున్నాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఇడ్లీ కడై (ఇడ్లీ కొట్టు)'. ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను డాన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నిత్యమీనన్ కథానాయికగా నటిస్తుంది. అయితే న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. గ్రామీణ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాను సమ్మర్ కానుకగా.. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాతో పాటు ఇళయరాజా బయోపిక్, శేఖర్ కమ్ముల కుబేరా సినిమాలో నటిస్తున్నాడు ధనుష్.

# అడ్వెంచర్‌కు అంతా సిద్ధం




రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా నటించబోతున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ అప్‌డేట్ కోసం దేశవ్యాప్తంగా అభిమానుల్లో ఆసక్తినెలకొని ఉంది. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రాజమౌళి డైరెక్ట్ చేస్తున్న సినిమా ఇదే కావడం, ఆయన దర్శకత్వంలో మహేష్‌బాబు తొలిసారి నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ హైప్ క్రియేట్ చేస్తున్నది. ఈ సినిమా ఎప్పుడు లాంచ్ అవుతుందోనని అభిమానులు ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. జనవరిలో పట్టాలెక్కనుందని గతంలోనే వార్తలొచ్చాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం నేడు హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఈ సినిమాను మొదలుపెడతారని తెలిసింది. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని ఫిల్మ్‌నగర్ వర్గాల్లో వినిపిస్తున్నది. సాధారణంగా ప్రతీ సినిమా ప్రారంభానికి ముందు ప్రెస్‌మీట్ పెట్టి ప్రాజెక్ట్ వివరాలను వెల్లడించడం రాజమౌళి ఆనవాయితీ. మరీ ఈ సినిమా విషయంలో ఆయన అదే పద్ధతి ఫాలో అవుతారో లేదో వేచిచూడాల్సిందే. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ సినిమా కోసం వెయ్యికోట్ల బడ్జెట్ కేటాయించారని వార్తలొస్తున్నాయి. కీరవాణి సంగీతాన్నందించనున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ నిర్మించనున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**